# డిటెక్టివ్

* రచన : శ్రీ కె. పవన్‌కుమార్ *

★

"అలా చూస్తున్న వేమిట్రా? యిన్ని డిటెక్టివ్ కథలుచదివి, యింకా ఒక డిటెక్టివ్ కథనైనా వ్రాయలేదేమిట్రా?" అని హెచ్చరించాడు చిన్ననాటి స్నేహితుడు గిరి.

అలా అన్న గిరిని ఏమనాలో తోచటం లేదు కుమార్‌కు. గబగబా గిరి వద్దనుండి యింటికి వచ్చి కాసిన్ని మంచినీళ్ళు త్రాగి. "ఓ మాంచి కథ వ్రాసి ఆంధ్ర పాఠక లోకంలో తన పేరు మారు మ్రోగించాలి" అని అనుకుంటున్న కుమార్, భోజనం చేసి, ఓ నాలుగు కాగితాలు, కలం తీసుకొని కుర్చీమీద వాలాడు.

అప్పటికి రాత్రి ఎనిమిది గంటలవుతుంది.

"హత్యగురించి వ్రాస్తామా?"

"హత్య నే నెప్పుడు చేయలేదే?" కనీసం "చూడనైనా చూడ్లేదే!"

ఎలాగైనా, "డిటెక్టివ్ కథ మంచి పకడ్ బందిగా రాయాలి! డిటెక్టివ్ పేరు ఖ్యాతి పుల్‌ది పెట్టాలి. హంతకుడు గట్టివాడుగా ఉండాలి. కథలోని సస్పెన్సు యిడ్లీలో నెయ్యి జారినట్లుండాలి. సన్నివేశాలు యిటుకల్లా పేర్చాల" అని ఆలోచిస్తున్న కుమార్, గొప్ప గొప్పరచయితలు వ్రాసిన డిటెక్టివ్ కథల్ని వెతికాడు.

ఆ కథల్లో Mr. డాగ్, Mr. ఫాక్స్ తప్ప వేరేపేర్లు లేవు. ఈ గౌరవం తెలుగు వారికి దక్కిద్దామని కుమార్ ఉద్దేశ్యం.

"దామోధర్ హత్య" అందామా?

అతను సాక్షాత్తు బావగారే. ఈ సంగతి తెలిస్తే, నామీద కథ వ్రాశాడని కోర్టులో కేసు పెడితే.

పోనీ——

"రాజేశ్వర్ శవం" అందామా?

నాప్రియమిత్రుడే, ఎముకలు విరగ్గొడు తాడు.

"శవం" అని చివరనున్న పుస్తకాలు చాల అమ్ముడు పోయాయి. అందుకని చివరకు "శవం" అని వ్రాయటానికి నిశ్చయించుకున్నాడు కుమార్. యిప్పుడిక కథ వ్రాయాలి. ఏలా మొదలు పెట్టాలీ అనేదే సమస్య!

ఛీ! ఛీ! ఇన్ని చిక్కులు! పాత కథలు కొరకు వెతికితే, చివరకు "శంకర్ శవం" అనేకథ దొరికింది. అందులో భార్యను ఎవరో

---

తప్పించుకొని బయటకు వస్తే మరో ఉచ్చులో పడవలసి వచ్చిందే అని తన నిస్సహాయతకు ఎంతగానో దుఃఖించ సాగింది.

సుందరమ్మ పన్నిన ఉచ్చులోనుండి తప్పించుకోవ డానికి సాలె గూటులో పడ్డ ఈగలా అయింది చుక్కమ్మ పని తనజీవితం యిలా రాసివుంది కాబోలు, యికయిక్కడ తన జీవితం వడ్డించిన విస్తరిలాంటిది అనుకుంటు కుమిలి కుమిలి ఏడ్వసాగింది ఓరోజు ఆ గూటినుంచి తప్పించుకొని పారిపోయి తన పాప జీవితాన్ని నదిలో దూకి త్యాగం చేసుకొందామని ప్రయత్నిస్తుండగా అటుగా వస్తున్న మనఊరువాడు చూసి చుక్కమ్మను గుర్తుపట్టి ఆ అఘాయిత్యం నుండి రక్షించి మనఊరు తీసుకు వచ్చి పడే శాడు. ఓరోజు బోరుబోరున ఏడుస్తు చుక్కమ్మ యిదంతా చెప్పింది, అదీ! చుక్కమ్మ జీవితం రామూ?

అలాగా పాపం అంటు చెమ్మగిల్లిన కళ్ళను ఒత్తుకుంటు అటుగా తిరిగి పడుకొన్నాడు రామం.

అపహరించాడని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు తెలిసిందని, డిటెక్టివ్ **S. S. Rao** పరిశోధన సాగిస్తాడు. యిందులో అసలు హత్యే జరగలేదే! ఈ కథంతా తికమకగా వుంది. కుమార్‌కు ఏం తోచటం లేదు.

అప్పటికి గడియారం పదిగంటలు కొట్టింది.

అలాగే అదే కుర్చీమీద నిద్రలో మునిగాడు కుమార్.

♦ ♦ ♦

ఆ...ఆ...అదిగో జవరాట బండిదిగి తిన్నగా నా దగ్గరకే వచ్చింది.

"మీరు ప్రఖ్యాత...డిటెక్టివ్ గారా?" అంది ఆ జవరాలు.


"అవును...ఏంపని" తేరుగా పశ్నించాడు కుమార్.

"ఏమన్న కేసులా! చెప్పండి. మీ కేసు దిగ్విజయంగా గెలిపిస్తాను. దయచేసి తొందరగా చెప్పండి మీవారి నెవరినైనా హత్య చేశారా? చేసామంటున్నారా? త్వరగా చెప్పండి" అరిచాడు కుమార్ ఎదురుగానే.

ఆ స్త్రీ...భయంకరముగా ఉంది. తెల్లటి చీరమీద నెత్తుటి మరకలు. నన్ను హత్య చేయటానికి పూనుకుందేమో! నేను డిటెక్టివ్ నని నాపై పసిగట్టిందేమో.

"అమ్మ...నేను డిటెక్టివ్‌ను అసలేకాదు. నీ పరిశోధన నాపని కాదు." అనిబిగ్గరగా అరి


మా హృదయ పూర్వకమైన దీపావళి అభినందనలు



శరవణావారి ప్రత్యేకమైన

క్రొత్త పిండి రుబ్బే యంత్రము.

* ప్రస్తుతము ఎక్కువగా అమ్మబడుచున్నది.

★

కాఫీగింజలు, బియ్యం, పసుపు, మిరపకాయి, మొదలైన వన్నిటినీ పొడి చేయుట మరియు గోధుమను రవగాను, పిండిగానూ సులభముగా తయారు చేయుటకు సాటిలేనిది.

: వివరములకు :


Grams : WETGRINDER Phone : 34250, 32321

శరవణా ఇంజినీరింగ్ ట్రేడర్స్

(చింతామణి సూపర్ మార్కెట్ సమీపాన)

12/15-A, క్రిష్ణసామి మొదలియార్ రోడ్డు : : కోయమత్తూరు - 641 002.

OSK



LPC ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజి డీప్ వెల్

# - జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువుగా అతిప్రెషర్‌లో సాదారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

$\frac{1}{2}$ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

: వివరములకు :

Grams : "NAIDUBROS" Phone : Office : 22409 Works ; 22757

**THE EL-P-EM INDUSTRIALS**

392, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002


చాడు కుమార్ ఎదురుగానే.

ఆ జవరాలి చేతులు నాకంతం దగ్గరరు రానిస్తుంది.

ఆ సమయముననే నిద్రలోంచి మేలొక్కన్నాడు కుమార్.

యిదివరకు కలలో కనపడ్డ ఆ జవరాలు మాపక్కింటి సుజాతే...రక్తసిక్తమైన ఆమె చీరకూడా ఎదురుగావుంది.

"ఏమిటండీ" అంటూ గాభరగా లేవబోయాడు కుమార్.

"ఏమీ లేదండీ" మీ చెల్లెలు ఎఱ్ఱసిరాతో నా తెల్ల చీరంతా నింపిదండీ. అదిమీకు చూపిద్దామని వస్తుంటే మీరేదో హత్యని, హంతకులని, కేసులని ఏవేవో కలవరిస్తుంటే. నిద్రలేపాలని లేపబోయె వరకు మీరే లేసాగు అంది సుజాత.

* రామకృష్ణులు *

అన్నపూర్ణా స్టుడియో మరియు జగపతి ఆర్ట్ పిక్చర్స్ బేనర్ క్రింద సినిమాస్కోప్‌లో "రామకృష్ణులు" వర్ణచిత్రం తీయుటకు శ్రీ బి.వి. రాజేంద్రప్రసాద్‌గారు 1978 జనవరి 20 వ తేదీన ముహూర్తాన్ని నిర్ణయించారు.

ఈ చిత్రంలో నటరత్న శ్రీ ఎన్. టి. రామారావు గారు శ్రీ అక్కినేని నాగేశ్వర రావు గారు, జయప్రధ, జయసుధ మొదలగు వారు ప్రముఖ పాత్రలు నిర్వహిస్తారు. చిత్ర నిర్మాణం హైదరాబాద్ అన్నపూర్ణా స్టుడియోలో జరుగుతుంది.

కథ : గుహనాథన్. పాటలు, మాటలు : ఆచార్య ఆత్రేయ. సంగీతం : కె. వి. మహాదేవన్. కెమెరా : వి.ఎస్.ఆర్. స్వామి. కళ : ఎస్. కృష్ణారావు. నృత్యం : హీరాలాల్. నేపద్యగాయకు : ఎస్. పి. బాలసుబ్రమణ్యం, పి. సుశీల, రామకృష్ణ.

ఈ చిత్రాన్ని జనవరి '78లో ప్రారంభించి జూన్ 78లో ఆంధ్రప్రజలకు అందిచాలని నిర్మాత, డైరెక్టర్ శ్రీ వి. బి. రాజేంద్ర ప్రసాద్ గారు సంకల్పించారు.